REPUBLIC HINDUSTAN

RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక






తెలంగాణ బిజెపికి చెందిన 8 మంది లోక్‌సభ ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ సభ్యుడు, ఒక ఎమ్మెల్సీ సహా పలువురు బిజెపి ప్రతినిధులు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారిని కలిశారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం... కీలకమైన రాష్ట్ర సమస్యలు, తెలంగాణలో పార్టీ భవిష్యత్తు అవకాశాలపై చర్చించింది.

## మాగనూర్ ఫుడ్ పాయిజన్‌పై హైకోర్టు సీరియస్.. అధికారులకు పిల్లలు లేరా

**రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్:** నారాయణపేట జిల్లా మాగనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవడం లేదని హైకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ సంఘటనపై వారంలోగా కౌంటర్ దాఖలు చేస్తామన్న ప్రభుత్వ న్యాయవాదిపై




వ్యక్తం చేసింది. వారం వ్యవధిలో మూడుసార్లు భోజనం వికటిస్తే అధికారులు నిద్రపోతున్నారా? అంటూ హైకోర్టు సీజే జస్టిస్ అలోక్ అరాధే అసహనం వ్యక్తం చేశారు. ఇది చాలా సీరియస్ అంశమని సీజే ధర్మాసనం అభిప్రాయపడింది. కాగా, ఫుడ్ పాయిజన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టులో ఇవాళ (బుధవారం) విచారణ జరిగింది. ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు చనిపోతే కానీ స్పందించరా? అంటూ హైకోర్టు సీజే ధర్మాసనం ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనమని మండిపడింది. రాష్ట్ర హైకోర్టు సీజే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో ఉండే అధికారిని సంప్రదించి వివరాలు సేకరించడానికి వారం వ్యవధి ఎందుకని సీజే ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాలు ఇస్తేనే అధికారులు పనిచేస్తారా? అంటూ ఆగ్రహించారు. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తే 5 నిమిషాల్లో అధికారులు హాజరవుతారని చురకలు అంటించారు. అధికారులకు కూడా పిల్లలు ఉన్నారు కదా అని ఈ సందర్భంగా హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. అధికారులు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఉన్నత న్యాయస్థానం చెప్పింది. భోజన విరామం తర్వాత ఈ ఘటనకు

## జనవరి నుంచి సన్న బియ్యం : మంత్రి సీతక్క..!!

**రిపబ్లిక్ హిందుస్థాన్ , ములుగు :** రాష్ట్రంలోకి పేదలందరికీ జనవరి నుంచి సన్నబియ్యం వేల కోట్లను రైతు రుణమాఫీ పథకంలో పంపిణీ చేశామని, రానున్న రోజులలో మరో



పంపిణీ చేస్తామని, రానున్న కొద్దిరోజుల్లోనే రుణమాఫీ కాని రైతులకు మరో 10 వేల కోట్లను కేటాయిస్తామని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ములుగు జిల్లాలో పలు అభివృ పనుల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమా సీతక్క పాల్గొని మాట్లాడారు.. ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామన్నారు. మహిళ లను కోటీశ్వరులుగా చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టిన్నట్లుగా ఆమె తెలిపారు. ఇందు కోసం ప్రత్యేకంగా 19 రకాల వ్యాపారా లను ఎంపిక చేసిన్నట్లు వివరించారు. మరో మూడు గ్యారంటీలను త్వరలోనే అమలు చేస్తా మన్నారు. 'రానున్న రోజులలో రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయల పింఛన్ పెంపు పథకాలను అమలు చేస్తాం. రూ. 18 10 వేల కోట్లు కేటాయిస్తాం. 150 బస్సులను మహిళా సంఘాలకు కేటాయించి ఆర్టీసీలో భాగస్వామ్యం చేశాం. మహిళలు తయారు చేసిన వస్తువులను సిటీలో శిల్పారామంలో అమ్ముకునే ఏర్పాటు చేస్తున్నం. రైతు భరోసా స్కీంలో రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇస్తాం. ప్రభుత్వం చేసే అభివృద్ధిని ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు.' అని సీతక్క అన్నారు. అనంతరం 75వ భారత రాజ్యాంగ దినోత్సవా న్ని పురస్కరించుకొని అధికారులు, గ్రామస్థుల తో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధి హామీ పథకం లో భాగంగా వంద రోజులు పూర్తి చేసు కున్న లబ్ధిదారులకు, ఉత్తమ గ్రామపంచాయతీ సిబ్బందిని మంత్రి సత్కరించారు.

## నేరాల కట్టడికి సమిష్టిగా పని చేయాలి

**రిపబ్లిక్ హిందుస్థాన్ , జైపూర్:** అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయం డివిజన్ లో పోలీస్ అధికారులు నేరాల కట్టడానికి సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలని, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని రామగుండం సీపీ శ్రీనివాసులు తెలిపారు. జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన సందర్శించారు. సబ్ డివిజన్ కేసులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు.



## బియ్యం లారీ బోల్తా

**రిపబ్లిక్ హిందుస్థాన్, నాగర్ కర్నూల్:** బియ్యం లారీ బోల్తా పడి రూ. 6 లక్షల ఆస్తి నష్టం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా కోడేరు మండలం సింగోటం నుంచి మంగళవారం రేవల్లి మండలం కొంకలపల్లికి 155 క్వింటాళ్ల బియ్యం లోడ్ తో వెళ్తున్న లారీ ఎత్తం సమీపంలో మాల వాగు దగ్గర బోల్తా పడింది. ఈ ప్రమాదంలో లారీ పూర్తిగా డామేజ్ అయిందని స్థానికులు తెలిపారు. ఎవరికి ప్రాణహాని జరగలేదని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆరు లక్షల నష్టం జరిగిందని ఎస్ఐ గోకారి తెలిపారు.



## మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండగ

**రిపబ్లిక్ హిందుస్థాన్, నాగర్ కర్నూల్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండగ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండగ రైతుల దగ్గర నుంచి పెద్ద ఎత్తున ధాన్యం సేకరణ, మద్దతు ధర, బోనస్ చెల్లించిన సందర్భంగా ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రైతు పండుగ నిర్వహించనున్నట్లు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించి ఈనెల 28,

# జిల్లాలో కుష్టు వ్యాధి వ్యాప్తిని నిరోధించాలి

**రిపబ్లిక్ హిందూస్థాన్ , కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ ( నవంబర్ 27) :** జిల్లాలో కుష్టు వ్యాధి వ్యాప్తిని నిర్మూలించేందుకు అధికారులకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక



ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో గల లోనవెల్లిలో కొన్ని కేసులను గుర్తించడం జరిగిందని, దిశ, అంగన్ వాడి కార్యకర్తలు తమ పరిధిలో ప్రజలకు కుష్టు వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించాలని, శరీరంపై మచ్చలు కనిపించిన వెంటనే చికిత్స చేసుకునే విధంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలలో విద్యార్థులకు వివరించాలని, గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ సెక్రటరీల ద్వారా డిసెంబర్ 2 నుండి 15 తేదీ వరకు 15 రోజులపాటు ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని, దహేగాం, కౌటాల, లోనవెల్లి గ్రామాలలో 102 కేసులు గుర్తించడం జరిగిందని నియంత్రణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గిరిజన గ్రామాలలో గిరిజనుల రక్త నమూనాలు సేకరించి సికిల్ సెల్ పరీక్ష నిర్వహించి నివేదికలు అందించాలని తెలిపారు. జిల్లాలో 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ నెల 29 నుండి 3 రోజుల పాటు ఫైలేరియా వ్యాప్తి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, కుష్టి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం నుండి సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. కుష్టు వ్యాధి ఎవరికైనా రావచ్చని, ముఖ్యంగా చర్మానికి, నరాలకు సోకుతుందని, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావడానికి సగటున 3 నుండి 5 సంవత్సరాల సమయం పడుతుందని తెలిపారు. ఈ వ్యాధి ఎం. డి. టి. చికిత్సతో 6 నెలల నుండి 12 నెలలో పూర్తిగా నయం అవుతుందని, ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స అందించినట్లయితే విలువైన ఫలితాలు ఉంటాయని తెలిపారు. జిల్లాలో కుష్టు వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలి

– జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**రిపబ్లిక్ హిందూస్థాన్ , కుమ్రంభీమ్ ఆసిఫాబాద్ ( నవంబర్ 27) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా బాలికల పాఠశాల ఆకస్మికంగా సందర్శించి వంటశాల, గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, సామాగ్రి నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, వంట చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులను వినియోగించాలని తెలిపారు. పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలలో భోజన వసతి సదుపాయాలు మెరుగ్గా ఉండేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం, కలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా పాఠశాల హ్యాండ్ బాల్, అథ్లెటిక్స్ విద్యార్థులను అభినందించారు.

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో జరిగే రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో మంచి నైపుణ్యంతో ఆడి ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా కీర్తిని చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తాను స్వతహాగా హ్యాండ్ బాల్ క్రీడాకారుడిని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమాదేవి, ఎ. టి. డి. ఓ. చిరంజీవి, ప్రధానోపాధ్యాయులు జంగు, గిరిజన ఆశ్రమ పాఠశాలల క్రీడాధికారి మీనారెడ్డి, వార్డెన్ సాయిబాబా, క్రీడా పాఠశాల కోచ్ లు అరవింద్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1 నాటికి ఇంటింటి సర్వే వివరాలు ఆన్లైన్ లో నమోదు పూర్తి చేయాలి

**రిపబ్లిక్ హిందుస్థాన్ , అదిలాబాద్ :** సమగ్ర కులగణన ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక , పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం




ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను డిసెంబర్ 1 నాటికి ఆన్లైన్ లో పూర్తి చేయాలనీ, బుధవారం నేరడిగొండ ఎంపిడిఓ,తహసీల్దార్ కార్యాలయంలలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని, వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ, సర్వే సందర్భంగా సేకరించిన సమాచారాన్ని ఆన్లైన్ లో వేగవంతంగా నమోదు చేయాలని, మున్సిపాలిటీలు, మండలాల్లో వివరాల నమోదు జరుగుతోందని, వచ్చే నెల 1వ తేదీ వరకు డేటా ఎంట్రీని పూర్తి చేయాలని ఆదేశించారు.

తప్పిదాలకు తావులేకుండా అధికారుల పర్యవేక్షణలో, ఎన్యూమరేటర్ల సమక్షంలో ఆపరేటర్ల చే వివరాలు నమోదు చేయించాలని అన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కలిమ్, ఎంపిడిఒ, ఆపరేటర్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పట్టుబడిన గంజాయి దహనం

**రిపబ్లిక్ హిందుస్థాన్ , మంచిర్యాల: కమిషనరేట్ పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో 2021 నుంచి వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని కరీంనగర్ జిల్లా మానకొండూరులోని ఇన్సినేటర్ ఫ్యాక్టరీలో మంగళవారం దహనం చేసినట్లు సీపీ శ్రీనివాసులు తెలిపారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక తనిఖీల్లో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో 64 కేసుల్లో పట్టుబడిన 522. 544 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.**



మొదటి పేజీ తరువాయి భాగం


**29, 30వ తేదీలలో వ్యవసాయ ఎగ్జిబిషన్, ఆధునిక పద్ధతులు, ఆదర్శ రైతులతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు.**

# నేరాల కట్టడికి సమిష్టిగా పని చేయాలి

**రిపబ్లిక్ హిందుస్థాన్ , జైపూర్:** అసిస్టెంట్ కమిషనరేట్ కార్యాలయం డివిజన్ లో పోలీస్ అధికారులు నేరాల కట్టడానికి సమిష్టిగా, సమన్వయంతో పని చేయాలని, చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని రామగుండం సీపీ శ్రీనివాసులు తెలిపారు. జైపూర్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయాన్ని మంగళవారం సాయంత్రం వార్షిక తనిఖీల్లో భాగంగా ఆయన సందర్శించారు. సబ్ డివిజన్ కేసులకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు.



# మళ్లీ ఫుడ్ పాయిజన్..మండిపడ్డ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ



మక్తల్ నియోజకవర్గం మగనూర్ లో మళ్లీ ఫుడ్ పాయిజన్ అయిన ఘటనపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ సీరియస్ అయ్యారు. మంగళవారం ఢిల్లీ నుంచి ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ పని తీరుకు ఇదే ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. మొన్నటి ఘటన మరువక ముందే మగనూర్ లో మరోసారి ఫుడ్ పాయిజన్ జరగడంపై అనుమానాలు ఉన్నాయన్నారు. వరుసగా ఇలాంటివి జరగడం ఆందోళన కలిగిస్తోందని ఎంపి డీకే అన్నారు.